క్లుప్తంగా

నేడు ఉచిత వైద్య శిబిరం

కొత్తూరు: మండల పరిధిలోని ఎస్‌బీపల్లి గ్రామంలో నేడు(ఆదివారం) హైదరాబాద్ పట్టణంలో ఉన్న ష్లాటస్ ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకులు గ్రామ యువకుడు ఎమ్మె రాఘ వేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో అనారోగ్యాలతో ఇబ్బం దులు పడుతున్న వారు ఈ శిబిరాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

పోలీస్ స్టేషన్ సందర్శన



మాట్లాడుతున్న డీసీపీ నారాయణరెడ్డి

కేశంపేట: కేశంపేట పోలీస్‌స్టేషన్‌ను శంషా బాద్ డీసీపీ నారాయణరెడ్డి శనివారం సంద ర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రికార్డులు, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీసీపీ వెంట షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్, కేశంపేట ఎస్‌ఐ ధనుంజయ్ ఉన్నారు.

కాంగ్రెస్ ప్లీనరీకి రాచమల్ల



ప్లీనరీకి హాజరైన సిద్దేశ్వర్, తదితరులు

చేవెళ్ల: ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ ప్లీనరీలో చేవెళ్ల నియోజ కవర్గం నుంచి పీసీసీ ప్రతినిధి రాచమల్ల సిద్దేశ్వ ర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ ప్లీనరీ సమావేశాల్లో రాజకీయ, పార్టీ సంస్థాగత విషయాలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రం, రాష్ట్రంలో అధికారం లోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర, తెలం గాణ రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఇతర నాయకులు నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఈ ప్లీనరీలో చర్చించారని చెప్పారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, చైర్‌పర్సన్ సోనియాగాంధీ పార్టీ సంస్థాగత విషయా లపైన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని తెలి పారు. చేవెళ్ల నియోజకవర్గం పీసీసీ మెంబర్‌గా తనకు అవకాశం కల్పించారని చెప్పారు. అలా గే.. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, బీఎంభరత్ కూడా ఈ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లకు మహర్దశ



మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రోడ్డు దుస్థితి



పెంజర్ల ప్రధాన రోడ్డులో గుంతలను మట్టితో పూడ్చిన ప్రజలు

- మున్సిపాలిటీ అభివృద్ధికి 32.51 కోట్లు
- ఇప్పటికే సర్వేలు పూర్తి

కొత్తూరు: గత కొన్నేళ్ల నుంచి గుంతలమయంగా మారి కనీస మరమ్మతులకు నోచుకోని మున్సిపాలి టీ పరిధిలోని రోడ్లకు మహర్దశ పట్టనుంది. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ఇటీ వల రూ. 32.51 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులను మంజూరు చేసింది. పాలకవర్గం ఈ నిధులతో ప్రధాన సమస్యల పరిష్కారానికి ఇప్పటికే 12 వార్డుల్లో సర్వేలు చేపట్టారు. అంతర్గత రోడ్ల అభివృ ద్ధికి ప్రాధాన్యత ఇవ్వనుండడంతో సమస్య తీరన ట్లేనని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మిషన్‌భగీరథతో రోడ్లు ధ్వంసం

మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైపులైన్ల ఏర్పాటు కోసం మున్సిపాలిటీలోని అన్ని రోడ్లను తవ్వడంతో గుంతలమయంగా మారాయి. పనులు పూర్తయి ఏళ్లు గడుస్తున్న నేటికి రోడ్లకు మరమ్మ తులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్నాళ్లు రోడ్ల మరమ్మతులు సంబం ధిత కాంట్రాక్టర్ చేపడతారని మున్సిపాలిటీ అధికా రులు భావించారు. తీరా భగీరథ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనాల రాకపోకల సమయాల్లో విపరీతమైన దుమ్ము వెలువడుతుంద ని, వాహనదారులు ప్రమాదాలకు గురవుతు న్నారని పలు వార్డులకు చెందిన ప్రజలు వాపోతు న్నారు. కొన్ని చోట్ల ప్రజలే స్వంత ఖర్చులతో రోడ్లకు మరమ్మతులు చేపట్టారు.

మున్సిపాలిటీ వివరాలు ఇలా..

మున్సిపాలిటీ పరిధిలో 23 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 14 కిలోమీటర్ల బీటీ, 5 కిలోమీటర్ల కచ్చారోడ్లు ఉన్నాయి. కొత్త పైపులైన్ల ఏర్పాటుతో దాదాపుగా అన్ని రోడ్లు ధ్వంసమైయ్యాయి. కాగా మున్సిపా లిటీ పరిధిలో 25 వేల జనాభా, 6 వేల కుటుం బాలు, 8,136 మంది ఓటర్లు ఉన్నారు. ప్రజలకు 21 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 5860 కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.

త్వరలో పనులు చేపడతాం



స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.32.51 కోట్లను మం జూరు చేసింది. ఈ నిధు లతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభి వృద్ధి పనులు చేపడతాం. పాలకవర్గం తీర్మానా లతో ప్రధానంగా అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయ డానికి చర్యలు తీసుకుంటాం.

– లావణ్య , మున్సిపల్ చైర్‌పర్సన్, కొత్తూరు

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట: రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎ స్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అంజ య్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని అల్వా ల గ్రామానికి చెందిన పలువురు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లా డుతూ... పోరాడి సాధించుకున్న రా ష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగా ల్లో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో జరు గుతున్న అభివృ ద్ధిని కొనసాగించాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. కార్య క్రమంలో మండల కోఆప్షన్ సభ్యు లు జమా ల్‌ఖాన్, కొత్తపేట సర్పంచ్ నవీన్‌కుమార్, అంజి రెడ్డి, శ్రీను, యాదగిరిరావు, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

మేకగూడలో వీధికుక్కల వీరవిహారం

నాలుగు మేకలు మృతి

నందిగామ: గ్రామాల్లో వీధి కుక్కలు చెలరేగిపోతు న్నాయి. వాటిని అదుపు చేసేవారు లేకపోవడంతో వెంటాడి వేటాడుతున్నాయి. మండల పరిధిలో ని మేకగూడలో పులిమామిడి మల్లయ్యకు చెందిన నాలుగు మేకలపై శనివారం వీధికుక్కలు దాడి చేయడంతో మృతి చెందాయి. ఇప్పటికే వీధికుక్కల బారిన పడి అనేక జీవాలు మృతి చెందాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



మృత్యువాత పడిన మేకలతో మల్లయ్య

రక్తదానం ప్రాణదానంతో సమానం



కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రావు

మొయినాబాద్‌రూరల్: దేశంలో ఎంతో మంది తలసేమియా వ్యాధిగ్రస్తులు రక్తం దొరకక ఇబ్బం దులు పడుతున్నారని వారి కోసం రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదామని రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామ సమీపంలో గల విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో కళాశాల బృందం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదన్‌మోహన్‌రావు పాల్గొని ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో తలసేమియా వ్యాధితో ఎంతో మంది అల్లాడుతున్నారని, అలాంటి వారి కోసం రక్తదానం చేస్తే ప్రాణదానం చేసిన వారమవుతామని సూచిం చారు. అనేక ప్రమాదాలు జరుగుతున్న సందర్భా లలో ప్రమాదాలకు గురైన వారికి సరైన సమయా నికి రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాప్రాయస్థి తిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. రక్తదాన శిబిరాలలో సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీ వారు భద్రపరిచి అందిస్తున్నందుకు విద్యాజ్యోతి కళాశాల తరఫున కళాశాల డైరెక్టర్ సాయిబాబారెడ్డి, ప్రిన్సిపాల్ పద్మజ అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 270 మంది విద్యార్థులు రక్తదానం చేయడం అభినందనీయమని మదన్‌మోహన్‌రావు కొనియాడారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ నర్సింహ్మారెడ్డి, పాండు, కళాశాల డైరెక్టర్ సాయిబాబారెడ్డి, ప్రిన్సిపల్ పద్మజ, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలకు కుట్టుమిషన్ అందజేత



కుట్టుమిషన్‌ను ఇస్తున్న విగ్నేశ్‌గౌడ్ దంపతులు

చేవెళ్ల: పాఠశాల, కళాశాల స్థాయి నుంచే విద్యా ర్థులు టెక్నికల్ కోర్సులు నేర్చుకోవడం వల్ల వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం విద్యార్థులకు గొల్లపల్లికి చెందిన కె. విగ్నేశ్‌గౌడ్, స్నేహ దంపతులు వారి కొడుకు పుట్టిన రోజు సంద ర్భంగా రూ.25 వేల విలువ చేసే ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుకు ఉపయోగపడే కుట్టుమిషన్‌ను సర్పంచు చేతుల మీదుగా అందజేశారు. దాత విగ్నేశ్‌గౌడ్ దం పతులను కళాశాల ప్రిన్సిపాల్ టీనావతి సన్మానిం చారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

దేవాలయాల విచ్ఛిన్నానికి కుట్ర

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి

షాద్‌నగర్: హిందూ దేవాలయాల విచ్ఛిన్నానికి బీఆ ర్ఎస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సీఎం కేసీఆర్ దేవా లయాలను విచ్ఛిన్నం చేస్తున్నారని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవా లయం ఎదురుగా ఉన్న రథశాలను రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చి వేస్తామని అధికారులు చెబుతున్న నేపథ్యంలో శనివారం ఏపీ జితేందర్ రెడ్డి, స్థానిక బీజేపీ నేతలతో కలిసి రథశాలను పరి శీలించి, దీక్ష చేపడుతున్న వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై అభివృద్ధి పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని మండిపడ్డారు. యాదగిరిగుట్ట పునర్ నిర్మాణం చేయడంతో అక్కడ కేంద్రీకృతమైన ఆధ్యాత్మిక శక్తి విచ్ఛిన్నమైందని చెప్పారు. షాద్‌నగర్‌లో ఉన్న అతిపురాతమైన రథశాలను తొలగించి, ఓ వర్గానికి సంబంధించిన స్థలాలను కాపాడేందుకు ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు. రోడ్డు విస్తరణకు రథశా లకు మరో వైపు స్థలం ఉన్నప్పటికీ పురాతనమైన కట్టడాన్ని ఎందుకు తొలగించేందుకు ప్రయత్ని స్తున్నారని ప్రశ్నించారు. చారిత్రాత్మక కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. రథశాల కూల్చివేత అంశానికి సంబం ధించి హైకోర్టు స్టే విధించిందని, అధికారులు పున రాలోచించుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీవర్ధన్ రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, అకుల ప్రదీప్, రుషికేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి

ఘనంగా సద్గురు వారణాసి రామయ్య పల్లకీ సేవ

మొయినాబాద్‌రూరల్: వారణాసి రామయ్య నామస్మరణ కనకమామిడి గ్రామంలో మార్మోగుతోంది. శనివారం మండల పరి ధిలోని కనకమామిడి దత్తాత్రేయ ఆలయం లో నిర్వహిస్తున్న సద్గురు వారణాసి రామయ్య ప్రభువుల వార్షికోత్సవ ఉత్స వాలు అంగరంగ వైభవంగా కొనసాగుతు న్నాయి. ఈ ఉత్సవాల ర్యాలీలో శనివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తజన మండలి కళాకారులు విచ్చేసి స్వామి వారి ఉత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శని వారం ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, స్వామి వారికి అలంకరణ, మహా మంగళ హారతి నిర్వహించారు. 10 గంటలకు సద్గురు వారణాసి రామయ్య చిత్రపటాన్ని కళాకారులు, భజన మండలి, శిశు మండలి సభ్యులు దాదాపు 3 గంటల పాటు గ్రామం లో పల్లకీలో ఊరేగింపు సేవగా నిర్వహిం చారు. కార్యక్రమంలో వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొండా లక్ష్మికాంత్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి , ఎంపీటీసీ ప్రభావతి, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్, భక్తులు, నాయకులు జగన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, పద్మారావు, శ్రీశైలంగౌడ్, క్రాంతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాం రెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పల్లకీ సేవలో వారణాసి రామయ్య

కేంద్ర పథకాలతో లబ్ధి

బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శివాజీ

కేశంపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శివాజీ అన్నారు. మండల కేంద్రంలో శనివారం గ్రామ స్తులకు ఆయుష్మాన్ భారత్ కార్డులను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితగా అందిం చాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ కార్డులను అందిస్తుందని అన్నారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని ఆయన తెలి పారు. కార్యక్రమంలో హరికృష్ణ, మోటే శ్రీను, శ్రీను, రాఘవేంద్రచారి, బలయ్య, భక్తవాత్సల్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు శ్రమించాలి

సీఐ రామయ్య



యువకులతో మాట్లాడుతున్న సీఐ రామయ్య

షాద్‌నగర్‌టౌన్: యువత లక్ష్య సాధన కోసం నిరం తరం శ్రమించాలని షాద్‌నగర్ రూరల్ సీఐ రామయ్య అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియం లో సైనిక్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొం దుతున్న యువతకు శనివారం సీఐ రామయ్య సల హాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు అంతా యువత చేతిలో ఉంద న్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించు కోవాలని, లక్ష్యసాధన కోసం కృషి చేయాలని చెప్పారు. దేశానికి తన వంతు సేవలు అందిం చాలని యువకులు ఆలోచించడం అభినందనీ యమని కొనియాడారు. శిక్షణలో మరింత శ్రమిం చాలని, లక్ష్యాన్ని ఛేదించేందుకు పగలు, రాత్రి శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకా డమీ కోచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో లాభాలు



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కొత్తూరు: చిరుధాన్యాల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవే త్తలు మండలంలోని గూడూరు గ్రామంలో రైతు లకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ చిరు ధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని శని వారం శాస్త్రవేత్తలు గ్రామంలోని రైతులు, విద్యార్థు లకు వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. అనం తరం శాస్త్రవేత్తలు గ్రామంలో పలువురు రైతులు సాగుచేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలని రైతులకు సూచించారు. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించే పద్ధతుల్లో పంట లను సాగు చేయడానికి వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్ర మంలో కళాశాల డీన్ నరేందర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు ఐశ్వర్య, శైలజ, పరమేశ్వరి, అరుణ, శకుంతల, సర్పంచ్ సత్తయ్య, రైతులు పాల్గొన్నారు.

ఒకేసారి రుణమాఫీ చేయాలి

రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ డిమాండ్

చేవెళ్ల: ధరణి పోర్టల్‌ను సరిదిద్ది రైతులకు న్యాయం చేయాలని, రైతులకు ఒకేసారి రుణమాఫీ అందిం చాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు కొత్త పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరణి రాకముందు కిందిస్థాయి అధికారులు రైతుల భూములను ఒకరి పేరు మీద నుంచి మరొకరి పేరు మీద రాశారని, దానిని సరిదిద్దకుండానే ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి అందులో అవే తప్పులు చేస్తున్నారని, దీంతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. రెవిన్యూ అధికారులను కలిస్తే సివిల్ కోర్టుకు వెళ్లాలని ఉచిత సలహాలు ఇస్తు న్నారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ ద్వారా పాత సమస్యలు పరిష్కారం కాకపోను కొత్త సమస్యలు సృష్టించిందని విమర్శించారు. రెండు లక్షల మంది కోర్టుల్లో కేసులు వేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, ఉపాధ్యక్షులు సుధాకర్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామ స్వామి, నాయకులు సత్తిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అమృత, సత్యనారాయణ, మక్బూల్, మంజుల, విజయమ్మ, కృష్ణ, మాధవి తదితరులు ఉన్నారు.



రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న, రైతు సంఘం, సీపీఐ పార్టీ నాయకులు

పేదలకు పట్టాలు ఇవ్వాలి

కాగా, సీపీఐ, రైతు సంఘం నాయకులు చేవెళ్లలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 75లో గుడిసెలు వేసుకున్న పేదలను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమా కుల జంగయ్య, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పశ్య పద్మ, తదితరులతో కలిసి 12 రోజులుగా పేదల గుడిసెలను సందర్శించి వారికి అండగా ఉం టామని ధైర్యం చెప్పారు.

జీవాలకు నట్టల నివారణ మందులు తప్పనిసరి

పశువైద్యాధికారి దేవిరెడ్డి

మొయినాబాద్: గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని పశువై ద్యాధికారి దేవిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్‌లో శనివారం జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నట్టల నివారణ మందులు వేయడం వల్ల జీవాల్లో రోగనిరోధక శక్తి పెరుగు తుందన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకీ సేవ

షాద్‌నగర్: పట్టణ శివారులో ఉన్న చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ, శ్రీశైలంగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి పల్లకీ సేవా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నా రు. ఆలయ అర్చకులు రఘుపతిరావు, రాఘవేం ద్రచార్య, ప్రమోద్, సునీల్‌లు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పం పిణీ చేశారు. కార్యక్రమంలో తోకల దామోదర్‌రెడ్డి, రఘుగౌడ్, రమేష్, శ్రీనివాస్, రఘునందన్‌రెడ్డి, కిషన్‌నాయక్, నారాయణ, శ్రీనివాస్, కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణచారి పాల్గొన్నారు.

టోర్నమెంట్ ప్రారంభం

షాద్‌నగర్: పట్టణంలో బిస్నిమిల్స్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మూడవ గ్రామీణస్థాయి వాలీ బాల్ టోర్నమెంట్‌ను శనివారం బీజేపీ నేతలు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది క్రీడాకా రులు ఉన్నారని, వారందరు తమలోని ప్రతిభను వెలికితీయాలన్నారు. ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. క్రీడలతో శరీరం ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుం దన్నారు. కార్యక్రమంలో నాయకులు వంశీకృష్ణ, మల్లాలం మురళీ, టోర్నీ నిర్వాహకులు సం జీవరెడ్డి, రాజు, ఇన్నారి మహేందర్, రాయల్ రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతి బాధ్యత ఉపాధ్యాయులదే

జిల్లా విద్యాధికారి సుశీంధర్‌రావు

మొయినాబాద్: విద్యార్థుల ప్రగతి సాధన విష యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని జిల్లా విద్యాధికారి సుశీంధర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం జరిగిన టీచర్స్, పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టివారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. పాఠశాల నుంచి ఇం టికి వచ్చిన విద్యార్థికి హోంవర్క్ ఏమి ఇచ్చారని తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల ముందు టీవీ పెట్టి సినిమాలు, సీరియళ్లు చూడవద్దని, సెల్‌ఫో న్‌లు ఇవ్వొద్దని సూచించారు. విద్యార్థులందరు మంచి ప్రగతి సాధించేలా చర్యలు తీసుకోవా లన్నారు. సమావేశంలో మండల విద్యాధికారి వెంక టయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుశీంధర్‌రావు

యువతకు ఆదర్శంగా మహనీయులు

హర్యానా డైరీ కార్పొరేషన్ ఫెడరేషన్ ఎండీ శ్రీనివాస్

షాద్‌నగర్: మహనీయులను ఆదర్శంగా తీసు కోవాలని హర్యానా డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శేషయ్య నగ ర్‌ను శనివారం ఎండీ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ శేషయ్య, నాగరత్నమ్మ, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి పునాది వేసిన, పార్టీ విస్తర ణకు విశేషంగా కృషి చేసిన శేషయ్య లాంటి మహ నీయులను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. యువతీ యువకులను చదువుకునేందుకు శేషయ్య ఎంతో ప్రోత్సహించేవారని అన్నారు. కార్య క్రమంలో పారిశ్రామికవేత్త పాతూరి వెంకట్‌రావు, పినబాక ప్రభాకర్, మలినేని సాంబశివరావు, బం గారుపల్లి నాగేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వర్ రావు, మల్లేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ శేషయ్య, నాగరత్నమ్మ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎండీ శ్రీనివాస్